కలెక్టరేట్ ఎదుట ట్రాక్టర్లతో నిరసన తెలుపుతున్న రైతు, వ్య.కా.స నాయకులు

గ్రామ స్వరాజ్యమే లక్ష్యం

త్యాగధనుల పోరాటాలు విస్మరించవద్దు - గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ గిరీష

త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేస్తున్న కలెక్టర్ గిరీష, ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ఆవిష్కరింపచేయడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ గిరీష అన్నారు. 74వ గణతంత్ర వేడుకలు జిల్లా పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్, ఎస్పీలు ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సాయుధ బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ సందేశాన్ని కలెక్టర్ వినిపించారు. జాతిపిత మహాత్మా గాంధీతో పాటు ఎందరో అమర వీరులు చేసిన త్యాగ ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం లభించిందని పేర్కొన్నారు. ఆ మహనీయులను స్మరిస్తూ వారందరికీ ఘననివాళి అర్పిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా అన్నమయ్య జిల్లా అభివృద్ధి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం ప్రజా ప్రతినిధులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని జిల్లా వార్షిక వర్షపాతం 673.8 మిల్లీమీటర్లు అయినప్పటికీ 760.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని పేర్కొన్నారు. జిల్లాలోని శ్రీనివాసపురం, అడవిపల్లి, వెలిగల్లు, బహుద, పెద్దూరు, పింఛా, ఝరికోన ప్రాజెక్టులలో సామర్థ్యానికి మేరకు నీటి నిల్వలు ఉన్నాయని రైతులకు వైఎస్‌ఆర్ రైతు భరోసా కింద పెట్టుబడి సాయంగా 2022-23 సంవత్సరానికి గాను రైతు ఖాతాలలో రూ.150 కోట్లు, సీఎం కిసాన్ పథకంలో రూ. 76 కోట్లు జమ చేశామని చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, జిల్లాకు కేటాయించిన నిధుల గురించి సమగ్రంగా వివరించారు. అనంతరం జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను కలెక్టర్, ఎస్పీ, జెసి శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో జెసి తమీమ్ అన్సారీయా, ఎస్పి హర్షవర్ధన్‌రాజు, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఉమ్మడి కడప జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, శాసనమండలి మండలి వైస్‌చైర్‌పర్సన్ జకియా ఖానం, జిల్లా స్థాయి అధికారులు, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

అలరించిన శకటాలు..: గణతంత్ర వేడుకల్లో భాగంగా జిల్లాలోని వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన శకటాలు ఆకట్టుకున్నాయి. ఇందులో పంచాయితీ రాజ్ శాఖ శకటానికి మొదటి బహుమతి, మున్సిపల్ శాఖ శకటానికి రెండో బహుమతి, డ్వామా శకటానికి మూడో బహుమతి లభించాయి. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న కలికిరి సైనిక్ స్కూల్‌కు మొదటి బహుమతి, రాయచోటి దివ్య తేజ స్కూల్‌కు రెండవ బహుమతి లభించాయి. జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులకు ప్రశంసా పత్రాలను అందించారు.

పోలీసుల గౌరవవందనం స్వీకరిస్తున్న కలెక్టర్ గిరీష

స్వాతంత్ర సమరయోధురాలిని సన్మానిస్తున్న కలెక్టర్, జెసి

దేశ నాయకుల వేషధారణలతో చిన్నారులు

వేదికపై ప్రజాప్రతినిధులు, అధికారులు

విన్యాసాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

అన్నమయ్య జిల్లా అభివృద్ధి, సంక్షేమానికి, ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన అధికారులు, అనధికారులకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ పిఎస్.గిరీష గురువారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ప్రశంసా పత్రాలు అందజేశారు.

కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న జెసి తమీమ్ అన్సారీయా

డిఆర్‌ఒ సత్యనారాయణ

డ్వామా పీడీ మద్దిలేటి

జెడి ఉమామహేశ్వరి

రాయచోటి ఆర్‌డిఒ రంగస్వామి

ఐసిడిఎస్ పీడీ ధనలక్ష్మి

ఎఎస్‌పి రాజ్ కమల్

విద్యుత్ ఎస్‌సి చంద్రశేఖర్‌రెడ్డి

ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ ప్రసన్నకుమార్

డిపిఆర్‌ఒ పురుషోత్తం

డిఎంహెచ్‌ఒ కొండయ్య

కలెక్టరేట్ ఎఒ బాలకృష్ణ

సబ్ రిజిస్ట్రార్ గురుస్వామి

విద్యుత్ ఎఇ గిరిధర్

వెలుగు ఎపిఎం రమేష్

ఎఎస్‌ఐ మధుసూధనాచారి

ఎంపిడిఒ లీలామాధవి

డాక్టర్ జులేఖా బేగం

ఎబిసిడబ్ల్యుఒ సురేష్‌బాబు

ఇఒపిఆర్‌డి ఉషారాణి

డాక్టర్ వెంకట్రామయ్య

ఎఇ శ్యాంప్రసాద్

సూపరింటెండెంట్ శ్రావణి

తహశీల్దార్ రవిశంకర్‌రెడ్డి

ఎంఆర్‌ఐ ప్రశాంతి

హామీలను విస్మరించిన మోడీ ప్రభుత్వం

రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా మోడీ ప్రభుత్వం రాతపూర్వక ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విస్మరించిందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పి. శ్రీనివాసులు, రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు కె నాగబసి రెడ్డి విమర్శించారు. కేంద్ర కమిటీల పిలుప మేరకు గురువారం స్థానిక పట్టణంలో ట్రాక్టర్ల ర్యాలీ సాయి థియేటర్ నుంచి బస్టాండ్ సర్కిల్ మీదుగా బంగ్లా ఠాణా మాసాపేట ద్వారా కలెక్టరేట్‌కు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో రాయచోటి లో రిపబ్లిక్ డే సందర్భంగా నిరసన తెలియజేశామని చెప్పారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి సి2+50 శాతం ఫార్ములా ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ మద్దతు ధరలు రైతులకు అందేలా మద్దతు ధరల గ్యారెంటీ చట్టం వెంటనే తేవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధరలకు చట్టబద్ధత లేక రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా రైతులు వ్యవసాయ నష్టా లతో అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ కంపెనీలకు రుణమాఫీ చేస్తున్న కేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల పంట రుణాలు ఎందుకు లేదని ప్రశ్నించారు. కేరళ తరహాలో రైతు రుణ విమోచన చట్టం తీసుకువచ్చి రైతుల పంట రుణాలు మాఫీ చేయాలని కోరారు. కేంద్ర విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, వ్యవసాయ పంపుసెట్లు మీటర్లు బిగింపు ఆపాలన్నారు. సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో అమరులైన రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని పేర్కొన్నారు. రైతులపై బనాయించిన అక్రమ కేసులు రద్దు చేయాలన్నారు. జిల్లాలో రైతుల ధాన్యం కొనుగోలులో వస్తున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతు వ్యతిరేక జీఓల కాపీలను దగ్ధం చేశారు. ఈ ఆందోళన పోరాటానికి సిఐటియు అన్నమయ్య జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్. చంద్రశేఖర్ ఎ.రామాంజులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి .మణి కెవిపిఎస్ నాయకులు ఎస్. రామచంద్ర సంఘీభావం మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి

ప్రత్యేక హోదా సాధన సమితి
కన్వీనర్ చలసాని శ్రీనివాస్

సమావేశంలో మాట్లాడుతున్న చలసాని శ్రీనివాస్

ప్రజాశక్తి - కడప అర్బన్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విభజన హామీల అమలు, కడప జిల్లాకు ఉక్కు పరిశ్రమ ఇవ్వకుండా నమ్మక ద్రోహం చేస్తోందని ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్ విమర్శించారు. గురువారం యువజన, విద్యార్థి సంఘాలు, ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి చేపట్టిన సమర యాత్ర 2.0 కడపకు చేరుకుంది. మరియాపురం సెయింట్ జోసఫ్ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో విద్యార్థులతో సమావేశమయ్యారు. దీనికి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ తిరుపతి బహిరంగ సభలో మోడీ ఎపికి ప్రత్యేక హోదా 5 కాదు 10 సంవత్సరాలు ఇస్తానని చెప్పారన్నారు. హామీ ఇచ్చి ఎనిమిదిన్నర సంవత్సరమైందని తెలిపారు. ఇంతవరకు హామీల ఊసే ఎత్తకపోవడం దారుణమని చెప్పారు. సమర యాత్ర యువతకు ఉద్యోగ, ఉపాధి కోసం చేపట్టామన్నారు. రాజకీయనాయకులు వారి స్వలాభం కోసం, పదవుల కోసం రాష్ట్ర, యువత ప్రయోజనాలు తాకట్టుపెడతామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు అవకాశం ఉందని మెకాన్ సంస్థ స్పష్టంగా చెప్పిందని పేర్కొన్నారు. ఉపాధిలేక నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కడప ఉక్కు ఆంధ్రుల హక్కుగా పోరడతామని తెలిపారు. 11 కేంద్ర విశ్వవిద్యాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా విభజన హామీలు సాధించే వరకు పోరాటాలు చేస్తూనే ఉంటామన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాలు కల్పించడకుండా ద్రోహం చేస్తున్నామని విమర్శించారు. సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉక్కు సాధన ఐక్యవేదిక అధ్యక్షులు బి.నారాయణ మాట్లాడుతూ ఉక్కు పోరాటంలో విద్యార్థులు భాగస్వాములయ్యారని తెలిపారు. బంద్ నిర్వహించామని పేర్కొన్నారు. ఏచూరిలాంటి పెద్ద నాయకులు భాగస్వాములయ్యారని చెప్పారు. ఈ నాటికీ బడ్జెట్ మంజూరు చేయలేదని విమర్శించారు. టిడిపి, వైసిపి నాయకులు సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పశ్రమ ఏర్పాటుపై ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. ప్రయివేట్ వారు ఏర్పాటు చేస్తే ఉద్యోగాలు రావని పేర్కొన్నారు. చంద్రబాబు, జగన్ శంకుస్థాపనలు చేయడం తప్ప ప్రారంభించిందిలేదని తెలిపారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్‌బాబు, రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్, నాయకులు అంకన్న, సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చిన్ని, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.ఆర్.నాయక్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, గంగాసురేష్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి నాగేంద్ర పాల్గొన్నారు.

రహదారికి భూమిపూజ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

రహదారుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎంపీ

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

రహదారుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ మిథున్ రెడ్డి, ఎంఎల్ఎ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం రూ. 16 కోట్ల నిధులుతో పట్టణంలోని ఠాణా నుంచి సుండుపల్లె మార్గంలోని ఆంజనేయ స్వామి ఆలయం వరకు ఉన్న రహదారిని నాలుగు వరుసల రహదారి విస్తరణ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నాలుగు వరుసల రహదారి నిర్మాణంతో రాయచోటి పట్టణానికి మరింత గుర్తింపు, శోభ కలుగుతుందన్నారు.

టిడిపి బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-వీరబల్లి

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాజంపేట నియోజకవర్గ టిడిపి నాయకులు చమర్తి జగన్మోహన్ రాజు సూచించారు. గురువారం మండలంలోని బొంగ వాండ్లపల్లెకు చెందిన పల్లం గంగయ్య ప్రముఖ విద్యావేత్త కుమారుని వివాహానికి హాజరై నూతన వరుడు పల్లం రామానుజులు, నూతన వధువు కృష్ణవేణిలను ఆశీర్వదించి తేనేటి విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ముఖ్య మంత్రి చేయడమే అందరి ధ్యేయమన్నారు. ప్రతి ఒక్కరూ వైసీపీ అరాచకాలు, అక్రమాలను ప్రజలకు తెలియజేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. నిరుద్యోగ సమస్య తీరాలన్నా యువతకు ఉపాధి అవకాశాలు దక్కలన్నా, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా గెలుచుకోవాలన్నారు. ఆయనతోపాటు సీనియర్ నాయకులు ఏర్రప రెడ్డి రెడ్డప్ప రెడ్డి, మండల అధ్యక్షుడు బానుగోపాల్ రాజు, మహిళ అధ్యక్షులు నాగసుబ్బమ్మ, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు రెడ్డి, జయచంద్ర రెడ్డి, బిసి నాయకులు సుధాకర్, అంజి, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని ఒంగిమల్ల గ్రామ పరిధిలోని దుగ్గనపల్లెలో గ్రామ ప్రజల చిరకాల కోరిక మేరకు రూ.30 లక్షలు వెచ్చించి ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ చేపట్టినట్లు ఆలయ నిర్వాహకులు వ్యాపారవేత్త లోకేశ్వర్ రెడ్డి, భాగ్యమ్మ దంపతులు పేర్కొన్నారు. గురువారం భూమిపూజలో వారి కుమారుడు శ్రీకాంత్ రెడ్డి, అనూష దంపతులు పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. విజయవాడకు చెందిన వేదపండితులు హోమం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి, అనూష మాట్లాడుతూ రామాలయాన్ని తమ కుటుంబం ఆధ్వర్యంలో నిర్మించడం అదృష్టంగా బావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో విఆర్‌డిఎస్ సురేంద్రారెడ్డి, గ్రామస్తులు దుగ్గనపల్లె నారాయణరెడ్డి, మల్ రెడ్డి, మాధ నారాయణ రెడ్డి, విశ్వనాధ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, శివారెడ్డి, దామోదర్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, జయచంద్రారెడ్డి, రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లా వ్యాప్తంగా 74వ గణతంత్ర దినోత్సవాన్ని గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జనగణమన గీతం పాడి వందేమాతర గేయం పల్లవించారు. మహనీయులను మరో సారి గుర్తుచేసుకున్నారు. వారు చూపిన బాటలో నడుస్తామని ప్రతినబూనారు. ప్రభుత్వ, రాజకీయ పార్టీల కార్యాలయాలు, విద్యా, స్వచ్ఛంద సంస్థలతో త్రివర్ణ పతాకం ఆవిష్కరించారు. ఆ ప్రాంతంలో సాంస్కృతిక సందడి నెలకొంది. విద్యార్థులు దేశ భక్తి గీతాలను నృత్య ప్రదర్శనలు చేసి అలరించారు. పలు రకాల వేషధారణలు ఆకట్టుకున్నాయి.

రాజంపేట అర్బన్ : పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో వేడుకల్లో విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. దేశభక్తి నృత్యాలు, పిరమిడ్ విన్యాసాలు, సైనిక కవాతులు, దృశ్యరూపక ప్రదర్శనలు, చూపరులను ఎంతో ఆకర్షింప చేశాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలకు చెందిన ఎన్‌సిసి క్యాడేట్లు జాతీయ పతాకావిష్కరణ అనంతరం పతాక వందనం చేస్తూ రాజంపేట సబ్ కలెక్టర్ పర్వాన్‌ఖాన్ ప్రతి వందనం స్వీకరించారు. కార్యక్రమంలో డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది, ఎన్‌సిసి ఉన్నతాధికారులు విజయ భాస్కర్, చక్రధర్, షామీర్ అహమ్మద్, భానుమూర్తి, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ శాఖలకు చెందిన సిబ్బందికి, రెవెన్యూ శాఖ సిబ్బందికి, మున్సిపల్ సిబ్బందికి విద్యా-వైద్యం, విద్యుత్, సచివాలయ ఉద్యోగులకు, డ్వాక్రా మహిళలకు,అటవీ, ఆరోగ్య సిబ్బంది సేవలను ప్రశంసిస్తూ గణతంత్ర దినోత్సవ ప్రశంసా పత్రాలనుసబ్ కలెక్టర్ అందజేశారు. **వీరబల్లి :** మండలంలో రిపబ్లిక్ డే సందర్భంగా గురువారం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి రాజేంద్రనాథ్ రెడ్డి, ఎంపిడిఒ మధుసూదన్ రెడ్డి, తహసిల్దార్ తులసమ్మ, ఎస్ఐ రహీముల్లా, ఎంఆర్ సిలో ఎంఇఒ గిరి వరదయ్య, వసతిగృహాలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రంథాలయం, పంచాయతీ కార్యాలయం,అంగన్వాడీకేంద్రాల్లో వద్ద అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రనాథ్ రెడ్డి, ఎంపిడిఒ మధుసూదన్ రెడ్డి, తాహశీల్దార్ తులసమ్మ, సర్పంచ్ నాగిరెడ్డి, మాజీ ఎంపిటిసి సుబ్బరామరాజు, ఎంఇఒ గిరి వరదయ్య, పిఒపిఆర్‌డి సురేష్‌బాబు, ఎర్రగడ్డ సుబ్బరంరాజు, లైబ్రరీ రెడ్డి శేఖర్, వార్డెన్ సుబ్బరాజు, కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు. **నందలూరు:** 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి మేడ విజయభాస్కర్ రెడ్డి, ఎంపిడిఒ సౌభాగ్యమ్మ, జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో జడ్జి కె.లత, తహసిల్దార్ ఉదయ శంకర్‌రాజు, ఎస్ఐ మైనుద్దీన్,మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొని జెండా వందనం గావించారు. **నిమ్మనపల్లి :** 74వ గణతంత్ర దినోత్సవాన్ని తాహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రాంప్రసాద్, ఎంపిడిఒ కార్యాలయంలో మండల వైసిపి ఇన్‌ఛార్జ్ ఆర్ఐ.రమణారెడ్డి, ఎస్ఐ ఫాతిమా, ఎంఇఒ రాజగోపాల్, (మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జులేఖ బేగం, ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు, మండలంలోని సచివాలయాలలో స్థానిక సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో భూరీ సర్వే డిటి సిరాజుద్దీన్, ఆర్ఐ రాంప్రసాద్, స్థానిక సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **పీలేరు :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా వాడ వాడలా మువ్వన్నెల పతాకాలు రెపరెపలాడాయి. స్థానిక కోర్టు సముదాయంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి, పోలీస్ స్టేషన్లో సిఐ మోహన్ రెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ జి.రవి, ఎంపిడిఒ మురళి మోహన్‌రెడ్డి, ఎపిఎస్‌పిడిసిఎల్ కార్యాలయంలో ఇఇ సురేష్ బాబు, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో అధ్యక్షులు వగలచంద్రారెడ్డి, విశ్రాంత సైనికోద్యోగుల సంఘం కార్యాలయంలో సంఘ నాయకులు త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. **కలకడ :** మండలంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం బాటువారిపల్లి సచివాలయంలో ఎంపిపి శ్రీదేవి రవికుమార్, సిఐ నాగేంద్ర, ఎస్ఐ తిప్పేస్వామి, తాహశీల్దార్ రాము, అన్ని పాఠశాలల, ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరించి వందన సమర్పణ గావించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సిహెచ్.నారాయణ, ఎంఇఒ మునీంద్ర నాయక్, ఎపిఒ చెన్నకేశవులు, ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ స్టాఫ్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. **కలికిరి :** మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలికిరి సమీపంలోని సిఆర్‌పిఎఫ్, సిబిఎటి స్కూల్ వైస్ ప్రిన్సిపల్, కమాండెంట్ రాజేష్ ఐటిబిపి53వ బెటాలియన్ కమాండెంట్, సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్, జెఎన్‌టియు ప్రిన్సిపల్ సత్యనారాయణ, కలికిరి పోలీస్ స్టేషన్ ఎస్ఐ లోకేష్ రెడ్డి, తాహశీల్దార్, ఎంపిడిఒ అమర్నాథ్ రెడ్డిలు జాతీయ జెండా ఎగువవేసి గౌరవ వందన చేశారు. **కలికిరి :** విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని మర్రికుంటపల్లి సర్పంచ్ రెడ్డిరామ్ తెలిపారు. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మర్రికుంటపల్లి పంచాయతీ జడ్పి హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు, పాఠశాల చైర్మన్ జయప్రకాష్ ఆధ్వర్యంలో జాతీయజెండాను ఎగురవేసి వందనం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ రెడ్డిరామ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను పాటించి ప్రజాస్వామ్యనికి నిజమైన వారసులు గా నిలవాలని కోరారు. పూర్వపు విద్యార్థి మదన్మోహన్ రెడ్డి విద్యార్థులను ప్రోత్సహించడానికి 6 మంది విద్యార్థులకు రూ.12వేలు అందించారు. కార్యక్రమంలో డిఆర్‌పి చాముండేశ్వరయ్య, ఉపాధ్యాయులు విజయ్, కుమార్, ప్రవీణ్, ఆనంద్, సరస్వతమ్మ, శైలజ అంగనవాడి టీచర్ శాంతమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు. **రామాపురం :**మండలంలో 74వ గణతంత్ర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి ఎంపిడిఒ హైదరవల్లితో కలిసి త్రివర్ణ పతాకం ఎగురవేశారు. తాహశీల్దార్ సత్యానంద, ఎస్ఐ కొండారెడ్డి, వెలుగు కార్యాలయంలో ఏపిఎం రెడ్డమ్మ, ఉపాధి ఎపిఒ సురేందర్ రెడ్డి, పిహెచ్‌సిలో మండల వైద్యాధికారి విజయ్ కుమార్, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఇఒ రామకృష్ణుడు, 13 గ్రామ సచివాలయంలో గ్రామాల పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగరేశారు. **పెద్దమండ్యం :**మండలంలోని అన్నిప్రభుత్వ , ప్రయివేటు, ప్రభుత్వ కార్యాలయాల్లో 74వ ఘనంగా గణతంత్ర దినోత్సవవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి పూర్ణచంద్రిక రమేష్, పెద్దమండ్యం హైస్కూల్లో కమిటీ చెర్మన్ టి.ఈశ్వరమ్మ, మోడల్‌స్కూల్లో ప్రిన్సిపల్ రామంజులనాయక్, పోలీసు స్టేషన్‌లో ఎఎస్ఐ బాలచందర్ నాయుడు, కలిచెర్ల హైస్కూల్లో హెచ్‌ఎం భారతి, తహశీల్దార్ కార్యాలయంలో డిటి యల్కంవ్, ఎల్లంవారిపల్లి హైస్కూల్ లో హెచ్ ఎం భాగ్యమ్మ, కోటకాడపల్లి వైసిపి నాయకుడు కేశవ ,పెద్దమండ్యంలోఎంపిటిసి జయరామ్, కలిచెర్ల లో కార్యదర్శి ఖాదర్ బాషా, వెళిగల్లులో సర్పంచ్ సరస్వతి, బండమీదపల్లిలో సర్పంచ్ బయ్యారెడ్డి ,పాపేపల్లి లో ఇఒపిఆర్ జనార్దన్, బంద్రేవు లో సర్పంచ్ భారతి, సిద్దవరం లో వైసిపి నాయకుడు సిద్దవరం విశ్వనాథ్ రెడ్డి సాయిరాం స్కూల్లో డాక్టర్ కార్తికేయ, కె ఎన్ ఆర్ స్కూల్లో హెచ్‌ఎం అమీన్ పీర్, ఎన్ఒ పల్లి లో సర్పంచ్ పద్మావతి తిరుపాల్, ఎంఆర్‌సిలో ఎంఇఒ మనోహర్, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. సాయి రాం స్కూల్ విద్యార్థులు జాతీయ నాయకులు వేషధారణతో వివిధ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీధరావు, ఎపిఎం మధు, పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** నగర పంచాయతీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, పాఠశాలలో కళాశాలలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. తాహశీల్దార్ ధనుంజయులు, ఎస్ఐ రామ్మోహన్, సిహెచ్ ప్రభుత్వ ఆసుపత్రి నందు వైద్యులు, ఆసుపత్రి కమిటీ మెంబర్ కళ్యాణ్ రెడ్డి, నక్కమహేష్, తుమ్మరకుంట స్కూల్ నందు యంగ్ ఇండియా సేవా సమితి సంస్థ, ఒకటోసచివాలయంలో వెల్ఫేర్ మౌలా, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జియా, ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని తహశీల్దార్ కార్యాలయం, ఎంపిడిఒ కార్యాలయం, ఎంఇఒ కార్యాలయం, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ఎంపిపి ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రం నందు జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా ప్రత్యూష హై స్కూల్ శాంతినికేతన్‌హైస్కూల్. శివపార్వతిహైస్కూల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.**తంబళ్లపల్లి :** మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఇన్‌ఛార్జ్ న్యాయమూర్తి హసిఫా సుల్తానా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కళావతి, ఎంపిడిఒ కార్యాలయంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, స్త్రీశక్తి భవన్ వద్ద ఎంపిడిఒ ఆనంద్ కుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రామకృష్ణారెడ్డి, వైద్యవిధానపరిషత్ ప్రభుత్వఆసుపత్రిలో డాక్టర్ పావని త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అదేవిధంగా మండలంలోని అన్ని పాఠ శాలలు, గ్రామ సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జెండా ఎగురవేసి రిపబ్లిక్ డే ప్రాధాన్యతను వివరించారు. **గాలివీడు :** మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలను నిర్వహించారు. తాహశీల్దారు కార్యాలయంలో దైవాదినం, ఎంపిడిఒ కార్యాలయంలో వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి, పోలీస్టేషన్‌లో ఎఎస్ఐ రఘురామయ్య, సచివాలయాల వద్ద ఆయా గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ సెక్రటరీలు, వాలంటీర్లు, సచివాలసిబ్బంది పాల్గొన్నారు. బాలుర ఉన్నత పాఠశాలలోప్రధానోపాధ్యాయుడు బి.రెడ్డన్న, బాలికలు ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఓ.నిర్మల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** పట్టణలోని శ్రీ చైతన్య పాఠశాలలోఎజిఎం రమణయ్య, ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అనూష, డీన్ వెంకటసుబ్బయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ శ్రీనివాసులు, ప్రైమరీ ఇంచార్జ్ కస్తూరి, ఉపాధ్యాయులు వెంకటేష్, వెంకటసుబ్బయ్య, సుప్రియ, మధుప్రియ, నాగలక్ష్మి, ప్రసన్న, రూప, ప్రతిభా భారతి, అనిత, సుజాత, షకీన, శ్రీదేవి, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, షాబు, మురళీమోహన్ రెడ్డి, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

పీలేరు: జెండా వందనం చేస్తున్న అధికారులు

పెద్దమండ్యం : దేశనాయకుల వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు

సిఆర్‌పిఎఫ్ సిబిటి స్కూల్లో జెండా ఆవిష్కరిస్తున్న కమాండర్ రాజేష్ కుమార్

తంబళ్లపల్లి : జాతీయజెండా వందనం చేస్తున్న న్యాయమూర్తి హసీఫాసుల్తానా

నందలూరు: జాతీయజెండాను ఆవిష్కరిస్తున్నజూనియర్ సివిల్ జడ్జి .కె.లత

కలకడ : జెండా ఆవిష్కరిస్తున్న రెవెన్యూ అధికారులు


విద్యార్థినికి నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్న మదన్మోహన్ రెడ్డి, సర్పంచ్ రెడ్డి రామ్

నిమ్మనపల్లి : జెండావందనం చేస్తున్న తహాశీల్దార్, అధికారులు

రాజంపేట : ఆకర్షణీయంగా జాతీయజెండా చిత్రం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎంపీ

ప్రజాశక్తి - వేంపల్లె

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని తాటిమాకులపల్లెలో ఆయన పర్యటించారు. గ్రామ సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. తమకు ఇంటి స్థలాలివ్వాలని జర్నలిస్టులు ఎంపీని కోరారు. స్పందించిన ఆయన స్థలాలు గుర్తించి, పట్టాలను పంపిణీ చేయాలని ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డికి సూచించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి, ఎంపిపి లక్ష్మి గాయత్రి, మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, మాజీ సర్పంచు ప్రసాద్‌రెడ్డి, ఉత్తయ్య, షాదీఖానా చైర్మన్ షేక్షావల్లి, టైల్స్ మౌలా, ముత్యాల ఆంజనేయులు, వైసిపి నాయకులు, మండల అధికారులు పాల్గొన్నారు.

మాతృభాషపై మమకారాన్ని పెంచుకోవాలి

అరసం సాహిత్య పోటీల్లో ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి

ప్రజాశక్తి- కడప అర్బన్

మాతృభాషపై మమకారాన్ని పెంచుకొని రచన సాహిత్యం వైపు వెళ్లేందుకు బాల్య దశలో ఇలాంటి వేదికలు ఉపయుక్తం అవుతాయని యోగి వేమన విశ్వవిద్యాలయం లలిత కళల శాఖ ఆచార్యులు, బ్రౌన్ గ్రంథాలయ సంచాలకులు మూల మల్లికార్జునరెడ్డి తెలిపారు. జిల్లా అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ఆధ్వర్యంలో విద్యార్థులకు 'కథ , పద్య పఠనం , కవిత్వ రచన' పై పోటీలు సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జ్ఞాన విస్తృతికి, మాతృ భాష పై పట్టుకు, భావవ్యక్తీకరణకు ఇలాంటి పోటీలు దోహదపడతాయన్నారు. పద్యాలు, కవిత్వం గురించి ప్రాథమిక సూత్రాలను వివరించారు. అభ్యుదయ రచయితల సంఘం సభ్యులు డాక్టర్ తుమ్మలూరు సురేష్ బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు, మానవ హక్కుల భద్రతకు, వివక్షలు లేని సమాజ నిర్మాణానికి అవసరమైన విలువలను బోధించే సాహిత్య రచనలవైపు కవులను, రచయితలను, యువతను మళ్ళించడానికి అరసం కృషి చేస్తోందన్నారు. జిల్లా అధ్యక్షులు ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వర్ రెడ్డి మార్గదర్శకం మేరకు విద్యార్థులకు పోటీలను నిర్వహించామన్నారు. కార్యక్రమంలో సి పి బ్రౌన్ గ్రంథాలయ సహాయ పరిశోధకులు డా. చింతకుంట శివారెడ్డి న్యాయ నిర్ణేత డాక్టర్ వెళ్లాల వెంకటేశ్వర చారి, యువ కథా రచయిత షేక్ షబ్బీర్ హుస్సేన్ వైవీయూ అధ్యాపకులు బాలవికాస్, సాయి విజ్ఞాన్ , విద్యా మందిర్ , శాంతినికేతన్, నజ్మల్ అమీన్ పాఠశాలలు, రామనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల , వికాస్ పాఠశాల, సెయింట్ జోసెఫ్ పాఠశాలల, ప్రొద్దుటూరు వాగ్దేవి పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

యువత భవితకు లోకేష్ మార్గదర్శి

ప్రజాశక్తి - వేముల

రాష్ట్ర యువత భవితకు నారా లోకేష్ సరికొత్త మార్గదర్శి అని టిడిపి ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి తెలిపారు. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు శుక్రవారం ప్రారంభం కానున్న లోకేష్ పాదయాత్ర దిగ్విజయం కావాలని వేముల గ్రామ కమిటీ అధ్యక్షుడు కూనపూరి రాములు కుమారుడు నాగేంద్ర గుట్టమీద ఉన్న శివాలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేర్ల పార్థసారథిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బ్రహ్మయ్య, మాజీ ఎంపిపి ఓబయ్య, పార్లమెంట్ కార్యదర్శి ఓబుళరెడ్డి యాదవ్, మాజీ సర్పంచు నాగేశ్వరమ్మ దంపతులు, కొత్తపల్లి రమణారెడ్డి, గొందిపల్లె నాగభూషణం రెడ్డి(చంటి), సోమశేఖర్‌రెడ్డి, అన్నారెడ్డి శ్రీనివాసుల రెడ్డి, వెంకటేష్, ప్రకాష్, హరీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బసవేశ్వర ఆలయానికి బెంచీలు వితరణ

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని బొందలకుంట గ్రామంలో అత్యంత పురాతనమైన బసవేశ్వరస్వామి ఆలయానికి ఎంపీ సిఎం రమేష్‌నాయుడు సిమెంటు బెంచీలు వితరణ చేశారు. ఆ మేరకు ఆలయ అర్చకులు అనిల్‌స్వామి గురువారం మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో ఎంపీ నిధుల నుంచి రూ.70 వేలు విలువ చేసే 8 బెంచీలు వితరణ చేశారన్నారు. ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆయన కోరారు. దాతకు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

రూ.51 లక్షలతో సిసి రోడ్లకు భూమిపూజ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండల పరిధిలోని మిట్టమీదపల్లె పంచాయతీ, కొమ్మివారిపల్లెలో ఎమ్మెల్యే మేడా వెంకట మల్లిఖార్జున రెడ్డి గురువారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. గ్రామస్తులు రోడ్డుసౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించిన సిసి రోడ్డును మంజూరు చేయించి ప్రారంభించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

చీకటి జిఒ-1ని రద్దు చేయాలి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కే జిఒ నంబర్ 1ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టిడిపి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం స్థానిక జ్యోతిచౌక్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. జగన్ సర్కార్ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు నశించాలని, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జీవో నెంబర్ ఒకటిని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసేంతవరకు పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి.సుధాకర, ఎస్.మనోహర్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి, మాజీ సర్పంచ్ టిడిపి నియోజకవర్గపు కో-ఆర్డినేటర్ కుడుం శ్రీనివాసులు, ఎస్.బషీర్ ఖాన్, బాస్ నాయకులు యస్.సచిన్, యస్.సలీంబాషాలు మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి.మస్తాన్, మాజీ ఉపసర్పంచ్ పావుగొండ, షమీవుల్లా, చావిడికిట్టన్న, ప్రభాకర్, షమీవుల్లా, యస్.తంబయ్యశెట్టి, కే.బాలకృష్ణ, ఎస్. జవ హర్‌బాబు, ఎం.గంగులప్ప పాల్గొన్నారు.

తాగునీటి సౌకర్యం ఏర్పాటు

ప్రజాశక్తి-కలికిరి

మండల పరిధిలోని వంకగడ్డపల్లికి రూ.4లక్షలతో తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు మరికుంటపల్లి సర్పంచ్ రెడ్డిరామ్ తెలిపారు. ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ ఆదేశాల మేరకు పంచాయతీ సెక్రటరీ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో జలజీవన మిషన్ పథకం కింద మండలంలోని మర్రికుంటపల్లి పంచాయతీ వంకగడ్డపల్లిలో బోరు, మోటరు, పైపులైను ఏర్పాటుచేసి గ్రామానికి తాగునీటి సౌకర్యం కల్పించినట్లు పంచాయతీ సర్పంచ్ రెడ్డి రామ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. గ్రామంలో పారిశుధ్యంపై దృష్టి సారించినట్లు తెలిపారు

పాదయాత్ర విజయవంతంగా సాగాలి

ప్రజాశక్తి-నందలూరు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరిట చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా సాగాలని టిడిపి నాయకులు గాంధీ నగర్ లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజా సమస్యలు తెలుకోవడానికి 400 రోజులు 4000 కిలోమీటర్ల వరకు చేపట్టిన ఈ పాదయాత్ర కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు సాగుతుందని వారు అన్నారు. కార్యక్రమంలో చామంచి పెంచలయ్య, బారతాల శ్రీధర్‌బాబుయాదవ్, తాటి సుబ్బరాయుడు, కానకుర్తి వెంకటయ్య, తుంటి రమణయ్య పాల్గొన్నారు.**కురబలకోట:** నారాలోకేష్ యువగళం పాదయాత్ర విజయానికినాంది అని రాజంపేట పార్లమెంట్ బిసిసెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్ అన్నారు. గురువారం ఆయన అంగళ్లు సమీపంలో మల్లయ్య కొండ అఖండ మల్లేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు చేసి పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ రుద్రబాలకృష్ణ , మెజారి సదాశివ, మాజీ ఎంపిటిసి సీతమ్మ వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి తిమ్మరాయడు, విశ్వనాథ్, ఉత్తరాది శ్రీనివాసులు, మోహన్ రెడ్డి, గూడేహరి, బొగ్గ భాస్కర్, అంజి, జి.రామచంద్ర రెడ్డి, రెడ్డప్ప నాయుడు, అశోక్, ముబాకర్, గంగిరెడ్డి, శంకర్‌రెడ్డి, సుధాకర్, చలపతి, రమేష్, వెంకటేష్, గోపాల్, ఎం.వి.నాయుడు పాల్గొన్నారు. .

వ్యాసరచన పోటీలో విద్యార్థినికి ప్రథమ బహుమతి

ప్రజాశక్తి-కలకడ

ఆదర్శ పాఠశాల విద్యార్థినికి జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలలో మొదటి బహుమతి లభించింది. రాయచోటిలోని పెరేడ్ గ్రౌండ్లో గణతంత్రదినోత్సవ వేడుకల్లో కలకడ ఆదర్శ పాఠశాల విద్యార్థిని టియస్.అంజుమ్ కలెక్టర్ గిరీష చేతుల మీదుగా పది వేలరూపాయల చెక్కు, ప్రశంసాపత్రం అందించారు. ప్రిన్సిపల్ మాలంశావలీ, ఉపాధ్యాయులు అభినందించారు.

మతపెద్దలకు స్థల పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే, జడ్పి చైర్మన్

శ్మశాన వాటికల స్థల పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

74 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పురపాలక కార్యాలయంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డిలు హిందూ, ముస్లిం, క్రిస్టియన్‌లకు శ్మశాన వాటికలకు సంబంధించిన పత్రాలను ఆయా మతపెద్దలకు అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ముస్లిం, క్రైస్తవులకు శ్మశానవాటికలను కేటాయించాలని ప్రజలు తమ దృష్టికి తీసుకురావడంతో ఎంపీ పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి సహకారంతో స్మశాన వాటికల విషయమై కలెక్టర్, ఆర్‌డిఒలకు అర్జీల ద్వారా తెలియజేశామని అన్నారు. ఇచ్చిన మాటకు అనుగుణంగా స్మశాన వాటికల స్థలాలకు కలెక్టర్ ప్రొసీడింగ్‌ను పంపించడం జరిగిందని తెలిపారు. హిందూస్మశాన వాటికకు 5 ఎకరాలు, ముస్లిం స్మశాన వాటికకు 4ఎకరాలు, క్రైస్తవ స్మశాన వాటికకు 3ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు తెలిపారు. కుల మతాలకతీతంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా అందరికీ సమానంగా ఉండాలన్న ఉద్దేశంతో స్మశాన స్థలాలను కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, హిందూ ముస్లిం, క్రైస్తవమత పెద్దలు, వైసిపి నాయకులు, పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

ప్రజాశక్తి-పీలేరు

వానవి క్లబ్ గ్రేటర్, వానవి కపుల్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం అయ్యప్పరెడ్డి కాలనీలోని సరస్వతి శిశుమందిర్‌లో చిన్న పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం,సరస్వతి పూజచేసి, 40 మంది పిల్లలకు పాలు, బలపాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ గవర్నర్ సోమిశెట్టి సురేష్ బాబు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాంకో-ఆర్డినేటర్ పామిడి నాగరాజ, జోన్ చైర్మన్స్ పామిడి జయచంద్ర, గ్రంథే నరసింహులు, వాసవి క్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్ జూటూరు అరవింద్ బాబు, కార్యదర్శి ఆమూరి శివగణేష్, ట్రెజరర్ కొత్తమాని గోవర్ధన్ ప్రసాద్, వానవి కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఆమూరి మహీధర్, సెక్రటరీ వెంకట నరేష్, ట్రెజరర్ ఆమూరిశంకర్‌నాథ్, సభ్యులు మెతుకు మురళి, కూనా చెంగయ్య, రేవూరి రాజేంద్రప్రసాద్, బచ్చురవి పాల్గొన్నారు.

ఘనంగా మేడా పుట్టినరోజు వేడుకలు

వీరబల్లి : రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి పుట్టినరోజు వేడుకలను స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి రాజేంద్రనాథ్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు మండల వ్యాప్తంగా అభిమానులు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి, ఎంపిడిఒ మధుసూదన్ రెడ్డి, ఎంఇఒ గిరి వరదయ్య, ఇఒపిఆర్‌డి సురేష్ బాబు,చమర్తిసుబ్బరామరాజు, సుబ్బరామరాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ అధికారుల సేవకు గుర్తింపు

ప్రజాశక్తి-కలికిరి

విధి నిర్వహణలో ఉత్తమ సేవలో అందించినందుకు గాను పలువురి ప్రభుత్వ అధికారులకు ఉత్తమ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. చీకటిపల్లి విఆర్ఒ బి.నరేష్ కుమార్, కలికిరి-4 విఆర్ఒ, యస్.తస్లీమా లకు గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్‌డిఒ ఎంఎస్.మురళి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. కలెక్టర్ గిరీష చేతుల మీదుగా అటెండర్ చంద్రకళ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జి.డి.వెంకటేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తిరుపతి చేతుల మీదుగా వి.భార్గవ, జెఎల్‌యం చీకటిపల్లి ప్రశంసా పత్రాలను అందజేశారు. కలికిరి ఎస్ఐ మధుసూదనాచారి, హెడ్ కానిస్టేబుల్ రామంజులు ఉత్తంప్రశంస పత్రాలు అందుకున్నారు. **రామాపురం** : మండలంలోని ఇఒపిఆర్‌డి ఉషారాణి, డిటి అరవింద్‌కుమార్ ఉత్తమసేవల అందించినందుకు గాను కలెక్టర్ గిరీష్ నుంచి ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. **బి.కొత్తకోట**: ఉత్తమ సేవలు అందించినందుకు తహశీల్దార్ ధనుంజయులు కలెక్టర్ గిరీషా చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకొన్నారు. భవిష్యత్తులో మరింత బాధ్యతగా పనిచేస్తానని స్పష్టం చేశారు.ట్రాన్స్‌కో ఎఇ గిరిధర్ కలెక్టర్ మీదుగా ప్రశంసా పత్రం అందుకోగా,మదనపల్లి ఆర్‌డిఒ ఎం.ఎస్.మురళి చేతుల మీదుగా బి.కొత్తకోట విఆర్ఒ హైదర్ ప్రశంస పత్రం అందుకున్నారు. **తంబళ్లపల్లి** : ఉత్తమ వైద్యసేవలు అందించినందుకు డాక్టర్ వెంకటరామయ్య ప్రశంసలు అందుకున్నారు.స్థానిక వైద్యవిధానపరిషత్ ప్రభుత్వ ఆస్పత్రిలో కొద్ది మాసాలలోనే గ్రామీణ పేద ప్రజలకు అందుబాటులో ఉండి సకాలంలో వైద్య సేవలు అందించారు.గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ గిరీష చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

జాతి జీవనగతికి అద్దం పట్టిన కవి వేమన

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

జాతి జీవనగతికి అద్దం పట్టిన కవి వేమన అని వేమన సేవాసమితి గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పద్యపఠన పోటలో విజేతలు యతీశ్వర్, ప్రతీష్‌రెడ్డికి గురువారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి సమాజ స్థితిగతులను వడపోసి వేమన చెప్పిన పద్యాలు నేటి సమాజం జీవన స్థితిగతులకు అద్దం పట్టడం ఆశ్వర్య కరమ న్నారు. వేమన పద్యాలు నేటి బాలలు కంఠస్తం చేసి వాటి తాత్ప ర్యాన్ని మననం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంకాల్ కొండయ్య, ఉపాధ్యాయులు గజ్జల వెంకటేశ్వరరెడ్డి, కంచర్ల విజయమోహన్‌రెడ్డి, సమితి కార్యవర్గ సభ్యులు భూతూరి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

క్రైం కార్నర్

నీటి కోసం వ్యక్తిపై మహిళ కొడవలితో దాడి

ప్రజాశక్తి - వాల్మీకిపురం


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకటాద్రి నాయుడు

కౌలుభూమి వద్ద నీటి కోసం ఓవ్యక్తిపై మహిళ కొడవలితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన గురువారం వాల్మీకిపురం పట్టణంలో చోటు చేసుకుంది. బాధితుడి కథనం మేరకు వివరాలు. వాల్మీకిపురం ఎన్‌టిఆర్ కాలనీకి చెందిన వెంకటాద్రి నాయుడు అనే రైతు స్థానిక తరిగొండ రోడ్డులో ఎకరాభూమి కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నానని చెప్పాడు. అదే ప్రాంతంలో కాలనీకి చెందిన గుణశేఖర్ భార్య రెడ్డిరాణి కూడా కొంత భూమి కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తోందన్నారు. గురువారం మధ్యాహ్నం తన వంతుగా వ్యవసాయానికి నీళ్లు పడుతుండగా అవతలి వ్యక్తి రెడ్డిరాణి దౌర్జన్యంగా వచ్చి నీటి వాల్వ్ కట్టేయడంతో ఎందుకని అడిగేలోపే ఆ మహిళ తీవ్ర పదజాలాలతో దూషించిందని తెలిపారు. ఈ రోజు తన వంతు నీళ్లు అని చెప్పే లోపే ఆ మహిళ కొడవలితో దాడికి పాల్పడి ఛాతిపై నరికి తీవ్రంగా గాయపరచి పరారైందని చెప్పారు. గాయంతోనే స్టేషన్ చేరుకుని ఫిర్యాదు చేసి, చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేరానని చెప్పాడు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ బిందు మాధవి ఆస్పత్రికి చేరుకొని భాదితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.